కరీంనగర్

సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శనివారం 09 డిసెంబర్ 2023 8 పేజీలు


## సికాస కార్యకలాపాల విస్తరణకు పోలీసుల బ్రేక్

-మావోయిస్టు దళ సభ్యుడు అరెస్ట్

సూర్య-గోదావరిఖని



(వివరాలు 2లో)

## మహాలక్ష్మి పథకంలో భాగంగా.. నేటి నుండి ఆర్టీసి బస్సుల్లో...

# ఉచిత ప్రయాణం



### - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నది. ఈ మేరకు మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై కీలక ఉత్తర్వులు వెలువరించింది. నియమాలు,నిబంధనలతో ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ జీవో జారీ చేశారు.

### మార్గదర్శకాలు ఇవే

1. వయసుతో సంబంధం లేకుండా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత ప్రయాణం
2. వీరంతా తెలంగాణ రాష్ట్రమంతటా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం
3. ఇతర రాష్ట్రాలకు వెళ్లేవారు తెలంగాణ సరిహద్దు వరకు టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేదు.
4. ఉచిత ప్రయాణం ఖర్చులను ఆర్టీసీకి ప్రభుత్వం రీయింబర్స్ చేస్తుంది

## మనసులు గెలిచిన నాయకుడు

### - అభివృద్ధి కాముకుడు కేటీఆర్

- ఐదవ సారి పట్టం కట్టిన సిరిసిల్ల నియోజకవర్గం ప్రజలు - అభివృద్ధి సంక్షేమమే తారక మంత్రం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజల మనసులు గెలిచిన నాయకుడు అభివృద్ధి కాముకుడు కల్వకుంట్ల తారక రామారావు. అభివృద్ధి సంక్షేమమే తారకమంత్రంగా ఆయన చేసిన పనులకు సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు ఐదవ సారి పట్టం కట్టారు. ఒకనాడు ఉరిశాలగా ఉన్న సిరిసిల్లను సిరిశాలగా సిరుల ఖిల్లాగా మార్చిన ఘనత కల్వకుంట్ల తారక రామారావుది. రాష్ట్రవ్యాప్తంగా ఆడపడుచులకు అందించే బతుకమ్మ చీరల పథకాన్ని ప్రవేశపెట్టి ఆ ఆర్డర్ సిరిసిల్ల నేతన్నలకు ఇచ్చి నేతన్నలను ఆత్మహత్యల నుంచి ఆత్మ అభిమానం దిశగా మళ్లించిన ఘనత ఎమ్మెల్యే కేటీఆర్ దే. 2009లో తెలంగాణ ఉద్యమం ఊపెత్తున ఎగిసిపడుతున్న సమయంలో సిరిసిల్ల ఎమ్మెల్యేగా తక్కువ ఓట్లతో గెలుపొందిన కల్వకుంట్ల తారక రామారావు తదనంతరం జరిగిన అన్ని ఎన్నికల్లో తన జైత్రయాత్రను కొనసాగించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కొండూరి రవీందర్‌రావుపై 53,004 ఓట్ల మెజార్టీతో గెలుపొంది తొలిసారి ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రిగా బాధ్యతలు



చేపట్టాడు. 2018 ముందస్తు ఎన్నికల్లో 89,009 ఓట్ల భారీ మెజార్టీతో గెలిచాడు. 2018 డిసెంబరు 17న టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన కేటీఆర్ 2019 సెప్టెంబరు 8న ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేశాడు. ఐటీ, మున్సిపల్, పరిశ్రమల శాఖల మంత్రిగా ఆయన సమర్థవంతంగా పనిచేశారు. సిరిసిల్ల ప్రజల రుణం తీర్చుకోలేనిదని తాను ఈ స్థితిలో ఉండడానికి కారణం సిరిసిల్ల ప్రజలు పెట్టిన భిక్షేనని ప్రతిక్షణం, ప్రతిసారి చెప్పే (మిగతా 2లో)

## తండ్రిని హతమార్చిన తనయుడు

**సూర్య సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో శుక్రవారం దారుణం చోటుచేసుకుంది. తండ్రి తీగల నరసయ్య(65)ను అతని కుమారుడు రాజేశం బండరాయితో తలపై కొట్టి చంపాడు. గ్రామంలోని ఐకెపి వడ్ల కొనుగోలు సెంటర్లో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఐకెపి సెంటర్లో వడ్లను ఆరబెట్టే విషయంలో తండ్రి కొడుకులు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఆవేశానికి లోనైనా రాజేశం తన తండ్రి నరసయ్యను కిందపడేసి పక్కనే ఉన్న బండను తలపై మోపాడు. దీంతో నరసయ్య అక్కకక్కడే మరణించినట్టు పోలీసులు తెలిపారు .సంఘటన స్థలాన్ని సీఐ జగదీష్, ఎస్సై అశోక్ రెడ్డి, వినీత సందర్శించారు. మృతుడి భార్య భూదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేశంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

### పొన్నంకు మంత్రి పదవి కేటాయించడం పట్ల

# కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

**03 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం శు క్రవారం జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్లో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కొత్తగా కొలువుదిరినటువంటి ప్రభుత్వంలో తెలంగాణ పోరాట యోధుడు పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నుండి శాసనసభ్యుడుగా గెలిచి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జిల్లా,నగర కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో సంబరాలు జరపడం జరిగిందని తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గంలో పొన్నంకు చోటు లభించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు. నగర బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు పొన్నం ప్రభాకర్ అని తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేశాడని చివరికి తన ప్రాణాన్ని సైతం లెక్క చేయలేదని రాబోయే రోజుల్లో జిల్లాలో పార్టీ హయాంలో మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ లో నిర్వహించిన కార్యక్రమానికి నగరం కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరు కాగా కార్యకర్తలు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని పంచుకోవడం జరిగింది.అనంతరం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు యం.డి.తాజ్ ఆధ్వర్యంలో నగరంలోని కాపువాడ కరీముల్లా షా దర్గాలో పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి పిసిసి కార్యదర్శి సమద్ నవాబ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో నాయకులు వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ముస్తాక్, చర్ల పద్మ, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, మునిగంటి అనిల్, కొరివి అరుణ్, ముదుపు మోహన్ , పురం రాజేశం, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య, ముద్దసాని రంగన్న, కొమ్మెర రవీందర్ రెడ్డి, పులి కృష్ణ ,బొబ్బిలి విక్టర్, కామ్రెడ్డి రాంరెడ్డి ,వంగల విద్యాసాగర్, నాగుల సతీష్ , రమేష్, నెల్లి నరేష్ ,హైమద్, నూనె గోపాల్ రెడ్డి ,హైమద్ అలీ, ఆరిఫ్, మాలోతు మహాలక్ష్మి, దన్న సింగ్, ముసళ్ళ రామిరెడ్డి, శారద, రామిడి రాంరెడ్డి, కోదూరి రవీందర్ గౌడ్, బతిని చంద్రయ్య గౌడ్, సిరిపురం లావణ్య, నాగప్రసాద్, గడప అజయ్, ఆకుల మోహన్, మాదాసు శ్రీనివాస్, వాసు, అక్బర్, పరదాల లింగమూర్తి, అంతగిరి రాజేంద్రప్రసాద్ ,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.





# సికాస కార్యకలాపాల విస్తరణకు పోలీసుల బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

మావోయిస్టు పార్టీ అనుబంధ సింగరేణి కార్మిక సమాఖ్య(సికాస) కార్యకలాపాలకు ఆదిలోనే పోలీసులు బ్రేక్ వేశారు. గతంలో సింగరేణి వ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన నిషిద్ధ సంస్థగా ఉన్న సికాస ఇప్పటికే చాప కింద నీరులా తన కార్యకలాపాలను చేసుకుంటూ పోతున్న సమయంలో, ఆ సంస్థను ఇక్కడ విస్తరింపేందుకు వచ్చిన మావోయిస్టు పార్టీ సభ్యుడు అవినాష్ ను శుక్రవారం స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి మీడియాకు వెల్లడించారు. గురువారం అర్ధరాత్రి తర్వాత గోదావరిఖని పట్టణంలోని సింగరేణి సంస్థకు చెందిన ఆర్జీ-1 జిఎం కార్యాలయం జంక్షన్ వద్ద పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి చేతిలో సంచి పట్టుకుని సమీపంలోని సీఎస్పీ కాలనీ వైపు వెళ్తూ పోలీసులకు కనిపించాడు. సదరు వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు అతడిని సమీపించగా పారిపోయే ప్రయత్నం చేయగా వెంటనే అప్రమత్తమైన పోలీసులు అతన్ని పట్టుకొని విచారించినట్లు సిపి తెలిపారు. సదరు వ్యక్తిని విచారించగా తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా సాతులూరు గ్రామానికి చెందిన పామిడిమల్ల అవినాష్ అలియాస్ మల్లేష్ గా తెలపడంతో పాటు, సిపిఐ (మావోయిస్ట్) పార్టీ సభ్యుడిగా పనిచేస్తున్నానని, కోల్ బెల్ట్ ప్రాంతంలో సికాస కార్య కలాపాలను విస్తరించడానికి మావోయిస్టు పార్టీ ఆదేశాలతో గోదావరిఖని కి వచ్చినట్లు తెలిపారు. అవినాష్ తన స్వగ్రామంలో ప్రింటింగ్ ప్రెస్ నడుపుతూ ఉన్న సమయంలో ప్రజా సంఘాల వారు కర పత్రాల ముద్రణ కోసం వచ్చి పోయే వారని, వారి పరిచయం ద్వారా నిషిద్ధ మావోయిస్టు పార్టీతో సంబంధాలు ఏర్పడి వారి భావజాలం పట్ల ఆకర్షితుడై, రెండు సంవత్సరముల క్రితం మావోయిస్టు పార్టీలో చేరినట్లు సిపి వివరించారు. సికాస వాల్ పోస్టర్లను అతికించేందుకు వచ్చిన అవినాష్ ను గోదావరిఖని పోలీసులు అప్రమత్తంగా పట్టుకోవడం జరిగిందని, నిషిద్ధ సంస్థలకు సంబంధించిన కార్యకలాపాలు కమిషనరేట్ పరిధిలో ఎక్కడ కూడా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, ఆ సంస్థకు సంబంధించిన వారిపై నిత్యం నిఘా పెట్టినట్లు పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి తెలిపారు.

# మనసులు గెలిచిన నాయకుడు - అభివృద్ధి కాముకుడు కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ అందుకు అనుగు ణంగానే సిరిసిల్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు.కరువు కల్లోలిత ప్రాంతంగా ఉన్న సిరిసిల్లను ఈరోజు దేశవ్యాప్తంగా గుర్తింపబడేలా, ఎందరికోరోల్ మోడల్గా తయారు చేసిన ఘనత కల్వకుంట్ల తారక రామారావుది అనడంలో అతిశయోక్తి లేదు. సిరిసిల్ల పట్టణంలోని రోడ్లు కూడళ్లను అందంగా మార్చడంతో పాటు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో రహదారుల నిర్మించారు. ఒకనాడు డిగ్రీ కళాశాల కే పరిమితమైన సిరిసిల్లను విద్యా కేంద్రంగా మలిచారు.సిరిసిల్లలో వ్యవసాయ పాలిటెక్నిక్,వ్యవసాయ డిగ్రీ కళాశాల, జేఎన్టీయూ ఇంజనీరింగ్కళాశాల,నర్సింగ్ కళాశాలతో పాటు మెడికల్ కళాశాలను కూడా ఏర్పాటు చేశారు. సిరిసిల్ల నియోజకవర్గం మండేపల్లిలో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ హైదరాబాద్ తర్వాత తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిది. ఇలా అన్ని రంగాలలో అభివృద్ధి చేసి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎన్నో అవార్డులను కైవసం చేసుకునేలా సిరిసిల్ల నియోజకవర్గం కేటీఆర్ తీర్చిదిద్దారు. అందుకే సిరిసిల్ల ప్రజలు కేటీఆర్ కు మరోసారి పట్టం కట్టారు.రాష్ట్రవ్యాప్తంగా వీస్తున్న కాంగ్రెస్ గాలిలో సైతం సిరిసిల్ల నియోజకవర్గంలో 30 వేల మెజార్టీతో విజయాన్ని కట్టబెట్టారు. మరోసారి అభివృద్ధికి సంక్షేమానికే మా ఓటు అని నియోజకవర్గం ప్రజలు స్పష్టం చేశారు.

# విలేకరిపై దాడిని ఖండిస్తున్నాం

**- అంబారిపేట ఎంపిటిసి భర్తను అరెస్టు చేయాలి**

**- దళిత సంఘాల నాయకులు డిమాండ్**

**సూర్య వెల్గటూర్**

వెల్గటూర్ మండల సూర్య విలేకరి జూపాక కిరణ్ పై దాడి చేసిన అంబారిపేట ఎంపిటిసి భర్త జాడి రాజేశం తోపాటు అతని అనుచరులను తక్షణమే అరెస్టు చేయాలని సూర్య విలేకరి జూపాక కిరణ్ తో పాటు దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పోలీసులు ఎంపిటిసి భర్త పై చర్యలు తీసుకోకపోతే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వెల్గటూర్ మండల సూర్య విలేకరి కిరణ్ పై ఎంపీటిసి భర్త జాడి రాజేశం దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పలువురు పేర్కొన్నారు. శు క్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలికితీసే జర్నలిస్టును దాడికి పాల్పడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వార్తలు రాస్తే దుర్భాషలాడుతారా అని ప్రశ్నించారు. ఒకవేళ వార్తల్లో తప్పుంటే ఖండించాల్సిందిపోయి భౌతిక దాడులకు దిగడం సరైందికాదన్నారు. మండలంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరమని వ్యాఖ్యా నించారు. అంబారిపేట ఎంపిటిసి భర్త జాడి రాజేశం బేషరతుగా క్షమాపణ చెప్పాలని,తను డిమాండ్ చేశారు.

# వైభవంగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని రాఘవపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు కంజర్ల రామాచార్యుల పర్యవేక్షణలో అర్చకులు లక్ష్మీనారాయణ , రామకృష్ణ చార్యులు, అనిల్ కుమార్ చార్యులు, వేదాద్రి ఆధ్వర్యంలో కలశ గణపతి పూజ, పుణ్యాహవాచనం, యంత్ర స్థాపన, పూర్ణాహుతి ,ప్రథమ హారతి, ప్రథమ దర్శనం, మహదాశీర్వాచనం కార్యక్రమాలు నిర్వహించారు . ఈ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశం దంపతులు, ఎంపీటీసీ శ్రీనివాస్ దంపతులు, గౌడ సంఘం అధ్యక్షులు దూలం సతీష్ దంపతులు, ఉపాధ్యక్షులు వెలిచాల ఆంజనేయులు దంపతులు, గౌడ సంఘం నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఎస్.జి. ఎఫ్. జాతీయ స్థాయి షోటోకాన్ కరాటే పోటీలకు బేర ఆదిత్య తేజ ఎంపిక

**సూర్య మంథని**

నల్గొండ జిల్లా ఇండోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 5,6,7 తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని పట్టణానికి చెందిన జపాన్ కరాటే అసోసియేషన్, షోటోఖాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇన్స్ట్రక్టర్ కోడ్ర నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ముగ్గురు విద్యార్థులు పాల్గొని అత్యధిక ప్రతిభ ను కనబరచి న్యూ ఢిల్లీలో ఈ నెల 14 నుండి 19 తేదీలలో జరగబోయే ఎస్. జి. ఎఫ్. జాతీయ స్థాయి కరాటే పోటీలకు అండర్ 17, -35 కె. జి.విభాగంలో బేర ఆదిత్య తేజ గోల్డ్ మెడల్ సాధించి ఎంపికయ్యాడు. అలాగే అండర్ 14, -42 కె. జి విభాగంలో వడ్లకొండ శ్రీ నిత, అండర్ 17, -52 కె.జి విభాగంలో దొంతుల సాయి దివ్య తేజస్విని సిల్వర్ మెడల్స్ సాధించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను నల్గొండ జిల్లా కలెక్టర్ ఆర్.బి కన్నన్ గారు, జే.కె. ఏ సౌత్ జోన్ ఇంఛార్జి రాపోలు సుదర్శన్ గారు, షోటోఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య, పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెట్రీ కోమురోజు శ్రీనివాస్ గారు , సీనియర్ కరాటే మాస్టర్లు పర్ష బక్కయ్య, శంకర్ గౌడ్ , పెద్దపల్లి జిల్లా కరాటే అసోసియేషన్ మాస్టర్లు కరాటే అభినందించారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మంత్రిని కలిసిన ఆయన రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిసింది.

# ఈ నెల 12న మండల సర్వసభ్య సమావేశం

**సూర్య రాయికల్**

ఈనెల 12న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్ తెలిపారు.ఎంపీపీ సంధ్యారాణి అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశంలో విద్య,వైద్య,ప్రభుత్వ సంక్షేమ, వ్యవసాయం,రోడ్లు భవనాలు,పంచాయతీరాజ్, అటవీ,మత్స్య,పశు సంవర్ధక శాఖ, ఉపాధి హామీ తదితర అంశాలపై చర్చించనున్నట్లు సంబంధిత అధికారులు తమ యొక్క శాఖల వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు. ఈనెల 12న మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు సర్వసభ్య సమావేశం ప్రారంభమవునని,ఇట్టి సమావేశానికి ఎంపీటీసీలు,సర్పంచులు,అన్ని శాఖల అధికారులు హాజరవ్వాలని ఆయన తెలిపారు.

# బాస్కెట్ బాల్ పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక

**సూర్య,కరీంనగర్ రూరల్**

రాష్ట్ర స్థాయి ఎస్. జి. ఎఫ్. బాస్కెట్ బాల్ పోటీలకు పారమిత విద్యార్థులు ఎంపికైనట్లు పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద రావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరి టేజ్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు మాట్లాడుతూ పాఠశాల కు చెందిన ఎం.శ్రీతేజ్ 9వ తరగతి సి. హెచ్.అభినవ్ 10 తరగతి చదువుతన్న విద్యార్థులు, ఇటీవల ఎస్. జి. ఎఫ్. తెలంగాణ ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహించిన, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి



అండర్ 14. అండర్ 17, బాలుర విభాగంలో బాస్కెట్ బాల్ ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి వివిధ జిల్లాలలో జరిగే 67వ ఎస్. జి. ఎఫ్. బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు, డిసెంబర్ 8 నుంచి 10 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే అండర్-14 67వ ఎస్. జి. ఎఫ్. రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలలో ఎం. శ్రీతేజ్ పాల్గొంటారని అదేవిధంగా ఈనెల హైద్రాబాద్ లో జరిగే అండర్-17 67వ ఎస్. జి. ఎఫ్. రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్, చాంపియన్ షిప్ పోటీలకు సి. హెచ్ అభినవ్ ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, ప్రిన్సిపాల్ రితీష్ మెహతా, ప్రోగ్రామ్ హెడ్ గోపిక్రిష్ణ, సమన్వయకర్తలు రాము, పి.ఇ.టి రాజు, లు పాల్గొన్నారు.

## యోగ ఫెడరేషన్ కప్పుకి ఎంపికైన దీపక్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఇటీవలే అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో జరిగిన 48వ జాతీయస్థాయి జూనియర్స్ యోగాసనా స్పోర్ట్స్ చాంపియన్షిప్ నందు మానకొండూరులోని గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుచున్న పురాణం దీపక్ జిల్లా యోగా అసోసియేషన్ తరపున పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ఐదవ స్థానం కైవసం చేసుకొని, ఫెడరేషన్ కప్పుకు కూడా మన తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైనారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష - కార్యదర్శులు సర్దార్ రవీందర్ సింగ్ - నాగిరెడ్డి సిద్ధారెడ్డి , కోచ్ లు రామకృష్ణ, కిష్టయ్య, మల్లేశ్వరి జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, ప్రదీప్ కుమార్, మనోజ్ కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.



## ప్రభుత్వ ఆస్తులనుదొంగతనం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ లో ఉన్నటువంటి మానకొండూర్ శాసనసభ్యుల కార్యాలయంలో ప్రభుత్వ ఆస్తులనుదొంగతనం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలనీ తిమ్మాపూర్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. క్యాంప్ ఆఫీసులో గల 16 ఫ్యాన్లు, మూడు గ్రీజర్లు, మూడు ఏసీలు, ఫర్నిచర్ ,ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు దొంగతనం చేయడం జరిగిందనీ తెలిపారు .ఈ దొంగతనంలో పాల్పడ్డ వ్యక్తులు మానకొండూరు మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ అనుచరులు అని స్థానికుల ద్వారా తెలుసుకొని ప్రభుత్వ అధికారులకు తెలియజేయడం జరిగినదనీ వారు తెలిపారు .తక్షణమే స్పందించిన ప్రభుత్వ అధికారులు వెంటనే జరిగిన దొంగతనం పై విచారణ చేసి ఫ్యాన్లను, ఏసీలను, గీజర్లను స్వాధీన పరుచుకోవడం జరిగినదని ,మిగతా ఫర్నిచర్ కు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించడం లేదని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను దొంగతనం చేసిన వ్యక్తులపై, మాజీ శాసనసభ్యులు రసమయి బాలకిషన్ పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,నాయకులు మామిడి అనిల్,గూడ కమలాకర్ పాల్గొన్నారు.

## వికలాంగునికి వీల్ చైర్ అందజేత

**సూర్య, వీణవంక**



హుజురాబాద్ మండలం ఎరుకల గూడెం గ్రామానికి చెందిన నిరుపేద రైతు నల్ల మల్లారెడ్డి ప్రమాదవశాత్తు తన రెండు కాళ్ళు పోయాయి. కాగా మల్లారెడ్డి ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చొరవతో తనకు వీల్ చైర్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, జీడి రాజు పాల్గొన్నారు.

## కబడ్డీ విజేతకు అభినందనలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలో విజయం సాధించిన జిల్లా జట్టు కెప్టెన్ అజయ్ ని శుక్రవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. అండర్ - 17 విద్యార్థులకు కబడ్డీ పోటీలు రామగుండంలో జరగగా, ఈ పోటీలలో కరీంనగర్, జగిత్యాల, పెద్దపెల్లి, సిరిసిల్ల జిల్లా జట్లు పాల్గొన్నాయి. కరీంనగర్, సిరిసిల్ల జట్ల మధ్య జరిగిన ఫైనల్ పోటీలలో కరీంనగర్ జట్టు విజయం సాధించింది. కరీంనగర్ జిల్లా జట్టు తరపున పోటీలలో పాల్గొని జట్టు విజయంలో ముఖ్య పాత్ర పోషించిన జడ్పీహెచ్ఎస్ చెల్పూర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి అజయ్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రవీణ, ఉపాధ్యాయులు అభినందించారు.

## నేటి నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఈనెల 9వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు హుజురాబాద్ డిపో మేనేజర్ పి. అర్పిత తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంలో భాగంగా అన్ని పల్లె వెలుగు, మిని పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో మహిళలకు ఉచిత రవాణా అనుమతిస్తున్నట్లు ఆమె అన్నారు. ఆధార్ కార్డు గాని, ఏ ఇతర గుర్తింపు కార్డు గాని చూపించి ప్రయాణం చేయవచ్చు అని, ట్రాన్స్ జెండర్స్ ప్రయాణం ఉచితం అని, రాష్ట్రంలోని ఎక్కడ నుండి ఎక్కడికైన అపరిమితంగా ప్రయాణం చేయవచ్చు, కావున మహిళలందరు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆమె తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వొడితల ప్రణవ్

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని మధువణి గార్డెన్స్ లో సింగిల్ విండో మాజీ చైర్మన్ గూడూరి స్వామి రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, టౌన్ అధ్యక్షుడు సొల్లు బాబు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అప్సర్, సీనియర్ నాయకులు కొలిపాక శంకర్, మేకల తిరుపతి, పొనగంటి మల్లయ్య, బాలసాని రమేష్, పొలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కాజీపేట శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, ఖాలీద్ హుస్సేన్, మిడిదొడ్డి రాజు, పొనగంటి మల్లయ్య, టిఆర్ఎస్ నాయకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మార్కెట్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రావు, బిజెపి నాయకులు నేరెళ్ల మహేందర్ గౌడ్, బింగి కరుణాకర్, జైపాల్ రెడ్డి, కౌరు సుగుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## కార్పొరేటర్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తీగలగుట్టపల్లిలో కార్పొరేటర్ కాశెట్టి శ్రీనివాస్ మాతృమూర్తి కాశెట్టి రంగమ్మ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి వి రామకృష్ణారావు పరామర్శించినారు. వీరితోపాటు జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్విరాజ్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నెల్లి శంకర్ ముదిరాజ్ ఇతర నాయకులు ఉన్నారు.

## పరామర్శ

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



మానకొండూర్ తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన బీ.ఆర్.ఎస్.పార్టీ నాయకుడు రమణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ పరామర్శించినారు. వీరి వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్,కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి తదితులున్నారు.

## ప్రమాదవశాత్తు గీత కార్మికునీ మృతి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉయ్యాల చందర్ గౌడ్ (40) తండ్రి రాజమల్లు గౌడ్ వృత్తి రీత్యా చెట్లు ఎక్కుతుండగా శుక్రవారం కాలు జారి కింద పడగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతనికి భార్య, ఒక కొడుకు, ఒక కూతురు కలరు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి మరణించాడని, వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని వీణవంక సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న వొడితల ప్రణవ్

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన మాడగా వెంకట్ రెడ్డి కుమారుడు ఎస్ఐ శ్రీధర్ రెడ్డి వివాహ వేడుకల్లో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, అడిగొప్పుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 14, హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన గుల్లకోట విద్యార్థులు

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ గుల్లకోట పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జైనపురం అక్షయ, వనం శరణ్య మరియు చీకటి సంజయ్ కుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పి.ఈ.టి కే.మహేష్ తెలిపారు. వీరు ఈనెల 8 ,9, 10 తేదీలలో అదిలాబాదు జిల్లాలో జరగనున్న రాష్ట్రీయ స్థాయి ఎస్. జి.ఎఫ్ అండర్ 14 హ్యాండ్ బాల్ విభాగంలో పాల్గొంటున్నారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రామచంద్రం ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్ శ్రీను, ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీజ మల్లేశం గ్రామస్థులు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# జగిత్యాల ఎమ్మెల్యే చౌకబారు విమర్శలు మానుకోవాలి

## - మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

**సూర్య జగిత్యాల**

అధికారం పోయిందనే అక్కసుతో బి ఆర్ ఎస్ కు చెందిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేసిన చౌకబారు విమర్శలు మానుకోవాలని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ రాయికల్ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై, కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన విమర్శలను మహిళా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో అవినీతి పాలనతో అధికారం చెలయించిన బీఅర్ఎస్ పార్టీలో వణుకు మొదలైందని ఎమ్మెల్యే సంజయ్ మాటలు వింటే స్పష్టం అవుతొందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని గుర్తుంచుకోవాలన్నారు. రైతు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనా సాగుతుందని గమనించాలని ఆమే హితవు పలికారు. 2004-2014 వరకు ఇచ్చిన ఇందిరమ్మ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, గాలిలో మేడలతో ప్రజలు బీఆర్ఎస్ పాలనపై విసుగు చెందరన్నారు. 2014-2023 వరకు మీ ప్రభుత్వం ఎన్ని ఇల్లు మంజూరు చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాలని విజయలక్ష్మి ఎమ్మెల్యే కు సవాల్ విసిరారు. ఇప్పుడు కట్టిన 4వేల ఇళ్ల ప్రాజెక్ట్ రూపాకల్పనా చేసింది కాంగ్రెస్ పార్టీ, జీవన్ రెడ్డి అని, ప్రస్తుతం కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల శంకుస్థాపన ఎమ్మెల్యే గా జీవన్ రెడ్డి హయాంలోనే జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టి 24 గంటలు గడవక ముందే కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని మాట్లాడ్డం, ఆరు గ్యారంటీ లు అమలు ఎదని ప్రశ్నించడం ఎమ్మెల్యే రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని



విజయలక్ష్మి పేర్కొన్నారు. కల్లాల్లో తుఫాన్ కారణంగా వడ్లు అమ్ముడుపోక రైతులు ఇబ్బందులు పడుతుంటే, గతంలో తరుగు పేరుతో దోపిడీకి రైతంగం గురైతే అధికారంలో ఉండి మిల్లర్ల దోపిడీ అడ్డుకోలేని వ్యక్తి రైతు ప్రభుత్వం, రైతు పక్షపాతిగా ఉన్న జీవన్ రెడ్డిని ప్రశ్నించడం విడ్డురంగా ఉందన్నారు. తరుగు పేరుతో దోపిడీ చేసిన ప్రభుత్వంకు, ప్రభుత్వం లో ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు, బోనస్ గురించి గాని, మద్దతు ధర గురించి గాని, కౌలు, రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయం గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వం పై ఇప్పటినుంచే విషం చిమ్మడం మానుకోవాలని, జీవన్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే తీరుపై విజయలక్ష్మి మండిపడ్డారు.



# బేటి బచావో బేటి పడావో పై అవగాహన

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారు జగిత్యాల రూరల్ మండలం పొలస గ్రామంలో శుక్రవారం బేటి బచావో బేటి పడావో పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని, విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. నేటి మహిళ అబల కాదు సభల అని నిరూపించాలని, పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళల పట్ల జరుగుతున్న హింసలకి వాటి నిరోధానికి మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వడానికి కృషి చేయాలన్నారు. ముస్లిం మైనారిటీ లోని మహిళలకి ఉన్నత విద్య వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. సఖి 181, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, తదితర టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంట్లో తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా 14567 నెంబర్ కి ఫోన్ చేయాలని, వికలాంగులకి పింఛన్ సదరం సర్టిఫికెట్ కోసం ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేయాలన్న, టోల్ ఫ్రీ నెంబర్లకి ఫోను చేయాలని సూచించారు. అనంతరం సుకన్య సమృద్ధి యోజన బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి,వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మమత, రాణి మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, లీగల్ కౌన్సిలర్ లావణ్య , చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ రజిత మైనారిటీ మహిళలు పాల్గొన్నారు.

# మేడిపల్లి లో యూ డైస్ ప్లస్ పై సమావేశం

**సూర్య మేడిపల్లి**

మేడిపల్లి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మేడిపల్లి,బీమారం రెండు మండలాల ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత, కేజి బీవీ,మోడల్ స్కూల్,సోషల్ వెల్ఫేర్ స్కూల్ లు,అన్ని ప్రైవేట్ పాఠశాలల తో శుక్రవారం రోజు మండల విద్యాధికారి గంగుల నారేశం అధ్యక్షతన 2023-24విద్యా సంవత్సరానికి సంభందించిన పాఠశాలల వివరాలు, మూల్యాంకనానికి యూ డైస్ ప్లస్ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మేడిపల్లి,బీమారం రెండు మండలాల అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ప్రధనోపాధ్యాయులు హాజరైనారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి గంగుల నారేశంతో పాటు మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రమేష్, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజు,సీ ఆర్ పి లు చంద్రశేఖర్,నారాయణ,రాధ లు పాల్గొన్నారు.



# పారదర్శకంగా పాలన కొనసాగించాలి

## - జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**సూర్య జగిత్యాల**



పారదర్శకంగా పాలన కొనసాగించి, గ్రామాల్లో ప్రతిఒక్కరికీ సేవలను అందించాలని జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అభివృద్ధి పనుల పై ఎంపిడిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో విధులు విజయవంతంగా నిర్వహించినందుకు ఎంపిడిఓలను అభినందించారు. గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులు అన్ని కూడా సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పల్లె పచ్చగా,పల్లె ప్రజలు ఆరోగ్యంగా ఉండేవిధంగా స్వచ్ఛమైన గాలి నీరు అందిస్తూ దానికి అనుగుణంగా ప్రతి మండలాల్లో,గ్రామాల్లో శానిటేషన్ నిరంతరం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ నరేష్,డిప్యూటీ సీఈఓ రఘువరన్, మండల పరిషత్ అభివృద్ధి ఆధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి మహిళలకు ఫ్రీ బస్

**సూర్య, మెట్ పల్లి టౌన్**



నేటి నుండి మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కలిపిస్తున్నట్లు శుక్రవారం డిపో మేనేజర్ వేదవతి పత్రికా వెలికరుల సమావేశంలో తెలిపారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ ఉన్నాత అధికారుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలలో భాగంగా మొదటి పథకంగా మహాలక్ష్మి పథకన్ని మహిళలకు ఉచిత బస్ సౌకర్యన్ని శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి అమాలు చేయానునట్లు తెలిపారు. మెట్ పల్లి డిపో బస్సులలో దాదాపుగా పంతొమ్మిది వేల మంది వరకు ప్రతిరోజు ప్రయాణికులు ప్రయాణిస్తారని, వారిలో దాదాపు మహిళలు తొమ్మిది వేల వరకు ఉంటారని తెలిపారు. ఈ మహాలక్ష్మి పథకాన్ని ప్రతీ మహిళా వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు. అలాగె బస్ లో ఎక్కే ప్రతి మహిళకు అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని,ప్రతి స్టాప్ కి అగలని ,అలాగె చేతు ఎత్తిన చోట పల్లేవెలుగు బస్ లను అపలని డ్రైవర్ మరియు కండక్టర్ లకు సూచించారు. అలాగె ప్రతి మహిళ తెలంగాణా మహిళగా గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డు, ఓటర్ ఐడి లను తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు.

# టిఎస్ సెట్ కు అర్హత సాధించిన అధ్యాపకుడు

**సూర్య మల్లాపూర్**



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో జగిత్యాల లోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో కామర్స్ బోధిస్తున్న మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన రాజోజి వెంకటసాయికృష్ణ అర్హత సాధించడం గర్వకారణమని పలువురు అభినందించారు.



సూర్య జగిత్యాల

# మంత్రిని సన్మానించిన కృష్ణారావు

**సూర్య, కోరుట్ల టౌన్**



తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుపట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రిగా నియమితులైన పొన్నం ప్రభాకర్ నీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించి, హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత బస్ సౌకర్యాన్ని,రాజీవ్ ఆరోగ్యశ్రీ అప్ గ్రేడ్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, తెలంగాణ ఇచ్చిన తెలంగాణతల్లి శ్రీమతి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు మీద సీఎం రేవంత్ రెడ్డి మొదటి సంతకం చేయడం చారిత్రక ఘట్టమన్నారు. డిసెంబర్ 09 సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణ పథకం అట్టహాసంగా ప్రారంభమవుతుందని, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద మెరుగైన ఆరోగ్య సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభం చేస్తున్నదని, ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని,ఇప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు అన్ని మంచి రోజులే వచ్చాయని జువ్వాడి కృష్ణారావు అన్నారు.

# సిఎంకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**



నూతనంగా తెలంగాణా ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డికి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లో సి ఎం ను మర్యాద పూర్వకంగా కలిసిన జీవన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ తోపాటు ఆయన తనయుడు బాలక్రిష్ణ రెడ్డి ఉన్నారు.

# మంత్రికి కృతజ్ఞతలు తెలిపినా రాజ్

**సూర్య, మెట్ పల్లి టౌన్**



హైదరాబాదులోని సెక్రటరీయెట్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. అనతనరం వరకు పుష్పగుచ్చం అందజేసినా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కోట దుర్గరాజ్. ఆనంతరం వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గరాజ్ మాట్లాడుతూ మంత్రివర్గంలో బీసీలకు సముచిత స్థానం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే బీసీల ఎదుగుదలకు తోడ్పడాలని రేవంత్ రెడ్డిని కోరారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలి

## - కలెక్టర్ ను కోరిన కౌన్సిలర్ జయశ్రీ

**సూర్య జగిత్యాల**

ఎన్నికల కోడ్ మూలంగా ఆగిన బతుకమ్మ చీరల పంపిణీ చేయాలని జగిత్యాల మున్సిపల్ 35 వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్ ను శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరెల పంపిణీ చేయాలని ఆదేశించిన వెంటనే చీరెల పంపిణీ కేవలం రెండు రోజులు మాత్రమే పంపిణీ చేయగా ఎలక్షన్ కోడ్ మూలంగా పంపిణీ చేయవద్దని కలెక్టర్ గా మీరు ఆదేశించిన వెంటనే పంపిణీ నిలిపి వేయడం జరిగిందన్నారు. దీంతో చాలా పెద్ద మొత్తంలో మహిళలు చీరెలు తీసుకోలేక పోయారని జయశ్రీ వాపోయారు. ఎలక్షన్స్ పూర్తయి కోడ్ తొలిగినందున వెంటనే మున్సిపల్ అదీనంలో ఉన్నా బతుకమ్మ చీరలను వెంటనే పంపణీ చేయవల్సిందిగా జగిత్యాల పట్టణ మహిళల పక్షాన జయశ్రీ కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

## త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణకి న్యూఢిల్లీలో

# ఐకానిక్ త్రీడీ ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్, నేషనల్ అవార్డ్ ప్రధానం

**సూర్య మంథని**

భారతదేశ హోం మంత్రి, అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ఎంపీ, మాజీ ముఖ్యమంత్రి జగదాంబిక పాల్ గౌరవ అతిధులుగా వ్యవహరించిన నేషనల్ అవార్డ్స్ ప్రధానోత్సవ కార్యక్రమంలో, తెలంగాణ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ కు అత్యంత గౌరవప్రదమైన, గోల్డెన్ విఐపి గౌరవం లభించింది. భారత్ లో త్రీడీ కళని పెంపొందించడానికి కృష్ణ చేస్తున్న విశిష్ట సేవలను గుర్తించిన భారత్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, న్యూఢిల్లీ వారు న్యూఢిల్లీ లో జరిగిన నేషనల్ అవార్డ్ ప్రధానోత్సవ కార్యక్రమంలో కృష్ణ ని "ఐకానిక్ త్రీడీ ఆర్టిస్ట్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్ "తో పాటు బంగారు పతకంతో సత్కరించారు. మహాభారతం లోని మయసభ లో ఈ త్రీడీ కళ ఉందని, అలాంటి త్రీడీ ఆర్టిస్ట్ భారత్ లో ఉండడం, అమెరికా లాంటి అగ్ర దేశం ఆహ్వానించడం, దేశానికి గర్వకారణమని, ఉత్తరప్రదేశ్ ఎంపీ జగదాంబిక పాల్





కృష్ణ ని అభినందించి, కృష్ణ వేసిన త్రీడీ ఆర్ట్ తో ఉత్సాహంగా ఫోటోలకు ఫోజులిచ్చారు. త్రీడీ కళ అభివృద్ధికి కళాభిమానులు, పెద్దలు సహకరించాలని కృష్ణ కోరగా, ఉత్తరప్రదేశ్ ఎంపీ, తన సహకారంతో పాటు భారత్ లో ఎంతోమంది కళాభిమానుల సహకారం కూడా తప్పకుండా ఉంటుందని తెలిపారు. ఈ త్రీడీ కళను ఆసక్తి ఉన్నవాళ్లకి నేర్పించడానికి వర్క్ షాప్స్ కూడా నిర్వహించబోతున్నట్లు, ఇప్పటికే సింగపూర్ లాంటి వివిధ దేశాల నుంచి ఆహ్వానం కూడా వస్తున్నట్లు కృష్ణ తెలిపారు.



# ఆర్జీ-3, ఏపీఏ ఏరియాల్లో పర్యటించిన ఎంఇసిఎల్ డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో ఎంఇసిఎల్( మినరల్ ఎక్స్ప్లోరేషన్ అండ్ కన్సల్టెన్సీ లిమిటెడ్) డైరెక్టర్( టెక్నికల్) పంకజ్ పాండే శుక్రవారం సందర్శించారు. ముందుగా జిఎం కార్యాలయం నందు జరిగిన సమీక్ష సమావేశం నందు పాల్గొని పిపిటి ద్వారా ఓసీపీ - 2 ఉపరితల గని వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఓసీపీ -2 ఉపరితల గనిని సందర్శించి వ్యూ పాయింట్ నుండి పనులను పరిశీలించారు. గనిలోని ఇన్ పిట్ క్రషర్, స్ప్రెడర్ లను సందర్శించి పరిశీలించారు. వీరికి ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు గని వివరాలను తెలియజేశారు. అలాగే అడ్రియాల గనిలో గల ఎయిర్ చిల్లింగ్ ప్లాంట్ సందర్శించారు. డైరెక్టర్ పంకజ్ పాండే మాట్లాడుతూ ఈ గనుల నందు ఉపయోగిస్తున్న అత్యుత్తమ టెక్నాలజీ గల యంత్రాల పనితీరు చాలా బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి కుర్మా రాజేందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.నాగరాజు, ఎస్ఓఎం కే. జనార్ధన్, జియాలజిస్ట్ శివనారాయణ, ఇన్చార్జి మేనేజర్ అనుగ్రహ నారాయణ, సర్వే అధికారి జి. లక్ష్మీరాజు, సేఫ్టీ అధికారి ఆసిఫ్ యాసిన్ లతోపాటు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎస్.జి. ఎఫ్. జాతీయ స్థాయి షోటోకాన్ కరాటే పోటీలకు బేర ఆదిత్య తేజ ఎంపిక

**సూర్య మంథని**



నల్గొండ జిల్లా ఇండోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 5,6,7 తేదీలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో మంథని పట్టణానికి చెందిన జపాన్ కరాటే అసోసియేషన్, షోటోఖాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఇనిస్ట్రక్టర్ కోడ్ర నాగరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ముగ్గురు విద్యార్థులు పాల్గొని అత్యధిక ప్రతిభ ను కనబరచి న్యూ ఢిల్లీలో ఈ నెల 14 నుండి 19 తేదీలలో జరగబోయే ఎస్. జి. ఎఫ్. జాతీయ స్థాయి కరాటే పోటీలకు అండర్ 17, -35 కె. జి.విభాగంలో బేర ఆదిత్య తేజ గోల్డ్ మెడల్ సాధించి ఎంపికయ్యాడు. అలాగే అండర్ 14, -42 కె. జి విభాగంలో వడ్లకొండ శ్రీ నిత, అండర్ 17, -52 కె.జి విభాగంలో దొంతుల సాయి దివ్య తేజస్విని సిల్వర్ మెడల్స్ సాధించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను నల్గొండ జిల్లా కలెక్టర్ అర్.బి కన్నన్ గారు, జే.కె. ఏ సౌత్ జోన్ ఇంఛార్జి రాపోలు సుదర్శన్ గారు, షోటోఖాన్ కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య, పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ సెకరేట్రి కోమురోజు శ్రీనివాస్ గారు , సీనియర్ కరాటే మాస్టర్లు పర్శ బక్కయ్య, శంకర్ గౌడ్ , పెద్దపల్లి జిల్లా కరాటే అసోసియేషన్ మాస్టర్లు కరాటే అభినందించారు.



# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య గోదావరిఖని**

గోదావరిఖని వన్ టౌన్ లో విధులు నిర్వహిస్తు ఆరోగ్య సమస్యతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ దేవయ్య కుటుంబానికి2000 సంవత్సరం బ్యాచ్ సభ్యులందరూ కలిసి ఆర్థిక సహాయంగా 2,65,000 (రెండు లక్షల అరవై ఐదు వేల) రూపాయలు పెద్దపల్లి లోని ఇంటి వద్ద వారికి అందించి.. కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.



# వైభవంగా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని రాఘవపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ ఆలయంలో ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు కంజర్ల రామాచార్యుల పర్యవేక్షణలో అర్చకులు లక్ష్మీనారాయణ , రామకృష్ణ చార్యులు, అనిల్ కుమార్ చార్యులు, వేదాద్రి ఆధ్వర్యంలో కలశ గణపతి పూజ, పుణ్యాహవాచనం, యంత్ర స్థాపన, పూర్ణాహుతి ,ప్రథమ హారతి, ప్రథమ దర్శనం, మహదాశిర్వాచనం కార్యక్రమాలు నిర్వహించారు .ఈ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశం దంపతులు, ఎంపీటీసీ శ్రీనివాస్ దంపతులు, గౌడ సంఘం అధ్యక్షులు దూలం సతీష్ దంపతులు, ఉపాధ్యక్షులు వెలిచాల ఆంజనేయులు దంపతులు, గౌడ సంఘం నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒక లక్ష ఐదు వేలు గాజులతో కన్యకా పరమేశ్వరి అమ్మవారిని అలంకరించారు. ఒక లక్ష ఐదు వేలు గాజులు సమర్పించే కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసిన అందరికీ ఆలయ కమిటీ తరపున ఆలయ కమిటీ చైర్మన్ కురిమిళ్ల సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పూజలలో భారీగా మహిళలు పాల్గొన్నారు.






# మంత్రి శ్రీధర్ బాబుని సన్మానించిన గ్రంథాలయ డైరెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని శుక్రవారం జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు (లడ్డు) కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. మంథని నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ ని నెలకొల్పాలని, గ్రంథాలయం ను అభివృద్ధి చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు తొందరగా ఇవ్వాలని గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు(లడ్డు) కోరారు.



# కార్మికుల హక్కుల సాధన సిఐటియు యూనియన్ తోనే సాధ్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో కార్మికుల హక్కుల సాధన సిఐటియు యూనియన్ తోనే సాధ్యం అవుతుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. అడ్రియాల గనిలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. సిఐటియు యూనియన్ సింగరేణి లో సొంత ఇంటి పథకం పై అలుపెరగని పోరాటం చేస్తుందని, విద్య, వైద్యం ఆసుపత్రులు మంచినీటి వంటి ప్రధాన సమస్యలపై ఏ యూనియన్ కి స్పృహ లేకపోయినా సీఐటీయూ యూనియన్ ప్రతి క్షణం కార్మికుల సంక్షేమం కొరకు నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. సమస్యలపై కాకుండా కేవలం పదవులు,పైరవీలు చేసే యూనియన్ లను ఈ ఎన్నికల్లో కార్మికులు చిత్తుగా ఓడించి , స్వచ్ఛమైన సీఐటీయూ యూనియన్ ని గెలిపించి సింగరేణి బంగారు భవిష్యత్ కి దారి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, బ్రాంచ్ సెక్రటరీ దొమ్మటి కొమురయ్య, ఫిట్ సెక్రటరీ దేవర రవికుమార్, నాయకులు ఏం.వెంకటేశ్వర్లు, అహ్మద్ పాషా, కె.వేణుగోపాల్, ఏం.ప్రభాకర్, జరపుల రవి, రంజిత్, జయరామ్, కె.రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మంత్రిని కలిసిన ఆయన రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిసింది.

# ఈ నెల 12న మండల సర్వసభ్య సమావేశం

**సూర్య, రాయికల్**

ఈనెల 12న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి గంగుల సంతోష్ కుమార్ తెలిపారు.ఎంపీపీ సంధ్యారాణి అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశంలో విద్య,వైద్య,ప్రభుత్వ సంక్షేమ, వ్యవసాయం,రోడ్లు భవనాలు,పంచాయతీరాజ్, అటవీ,మత్స్య,పశు సంవర్ధక శాఖ, ఉపాధి హామీ తదితర అంశాలపై చర్చించనున్నట్లు సంబంధిత అధికారులు తమ యొక్క శాఖల వివరాలను సమర్పించాలని ఆయన తెలిపారు. ఈనెల 12న మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు సర్వసభ్య సమావేశం ప్రారంభమవునని,ఇట్టి సమావేశానికి ఎంపీటీసీలు,సర్పంచులు,అన్ని శాఖల అధికారులు హాజరవ్వాలని ఆయన తెలిపారు.

# ఆరు గ్యారెంటీలు పక్కగా అమలు చేస్తాం

## - ఎమ్మెల్సీ జీవన్ పై,ఎమ్మెల్యే ఆరోపణ విడ్డూరం



**సూర్య, రాయికల్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తున్న దని, కానీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందనిరాయికల్ మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ మాట్లాడుతు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చింతించకండి,రంది పడకండి,కాంగ్రెస్ పార్టీ అధికారం స్వీకరించే సమయంలోనే కంగారుపడి ప్రెస్ మీట్ పెట్టడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల అమలు పైల్ పై సంతకం చేశారని, త్వరలోనే అన్ని పథకాలు అమలు అవుతాయని అన్నారు.బస్సు ఉచితం గురించి మాట్లాడిన తమరు,మండలంలోని తొమ్మిది సంవత్సరాలుగా బస్సులు రాని అనేక గ్రామాలు ఉన్నాయని మర్చిపోయారా, ప్రజలు మీకు విన్నపించుకున్న మీరు పట్టించుకున్న పాపాన పోలేదు,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఎద్దేవా చేస్తూ,ఆరు గ్యారెంటీ లపై తొందర పాటు వ్యాఖ్యలు తగదన్నారు.ముఖ్యంగా రైతుల గురించి మాట్లాడుతూ తమరు రైతుల గురించి మాట్లాడారని క్వింటాలు వరి ధాన్యం పై పది కిలోలకు పైగా ధాన్యం కోత పెట్టింది మీ ప్రభుత్వం కాదా,మీరు రైతుల ధాన్యం కొనకుండా ఇబ్బందులు పెట్టిన సందర్భాలు రైతులు మర్చిపోయారా అని ప్రశ్నించారు.,రైతుబంధు నిలిపి వేశారని ఎద్దేవా చేశారు.హరీష్ రావు రైతుబంధు పై ప్రచారం చేయడంతో రైతుబంధు ఆగిపోయింది దానికి కారణం మీ పార్టీ,మీరే కదా అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పా మీ హాయంలో రాయికల్ మండలంలో ఎన్ని డబుల్ బెడ్ రూములు పూర్తి చేశారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాయికల్ చరిత్రలో అనేక దశలుగా గ్రామ గ్రామాన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ,కాలంలో అత్యధిక ఇండ్లు కట్టించాం అని, గతంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హాయంలో కుడ బీసీ కాలనీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇచ్చిన ఘనత మా పార్టీది అని, బి ఆర్ ఎస్ ప్రభుత్వం దళిత బంధు,గృహ లక్ష్మి, ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని గుర్తుంచుకోవాలనీ అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ ఎద్దండి భూమా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తిగా కొలువు తీరక ముందే ఇష్టరీతి గా వ్యాఖ్యలు చేయడం సరికాదని అది హుందాతనం కాదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గుర్తుంచుకోవాలని అన్నారు.జీవన్ రెడ్డి ప్రమాణం చేసిన ఆరు గ్యారెంటీ లు వారి స్వంత పథకాల మీద కావు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అని, వాటిలో ఖచ్చితం ప్రతిదీ అమలు జరుగుతుందని అన్నారు.తమరు తొమ్మిది సంవత్సరాలలో ఏం చేశారో ప్రజలకు చెప్పాల్సిన సందర్భం వచ్చిందని,మండల కేంద్రంలో రాత్రి అయిందంటే బస్సు సౌకర్యం లేదని,దాంతోపాటు డిగ్రీ కళాశాల ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి గుంజుకున్నారని, అగ్నిమాపక కేంద్రం తదితర సమస్యలున్న తమరు ఎలాంటి సమస్య తీర్చలేదని ,అక్కడక్కడ ఇటీవల సోషల్ మీడియాలో చూస్తున్నా అసెంబ్లీలో నిద్రపోయిన చరిత్ర ఎమ్మెల్యే మీది అని,ప్రజల గురించి ప్రశ్నించే సమయంలో నిద్రపోయిన మీరు కూడా ప్రభుత్వం కొలువు తీరుతున్న సమయంలో తొందరపాటు వ్యాఖ్యలు తగవని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని హుందాగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో నాయకులు ఎద్దండి దివాకర్ రెడ్డి, కొ య్యడి మహిపాల్ రెడ్డి,గుర్రం మహేందర్ గౌడ్,రవీందర్ రెడ్డి,బాపురపు నర్సయ్య,మామిడి పెల్లి రమేష్,కోడి పెల్లి ఆంజనేయులు,కడకుంట్ల నర్సయ్య, సతీష్, సాగర్, ఖలీల్,లక్ష్మీ నారాయణ,అశోక్,కిరణ్ రెడ్డి, ప్రభాకర్, శంశీర్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, కోరుట్ల టౌన్:**

పట్టణంలోని కల్లూరు రోడ్ సబ్ స్టేషన్ లో శనివారం మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏఈ శ్యామ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడునని, ఇట్టి అంతరాయంనకు వినియోగదారులు సహకరించలని ఆయన కోరారు.

# బేటి బచావో బేటి పడావో పై అవగాహన

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారు జగిత్యాల రూరల్ మండలం పొలస గ్రామంలో శుక్రవారం బేటి బచావో బేటి పడావో పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ మిషన్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని, విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. నేటి మహిళ అబల కాదు సభల అని నిరూపించాలని, పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళల పట్ల జరుగుతున్న హింసలకి వాటి నిరోధానికి మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వడానికి కృషి చేయాలన్నారు. ముస్లిం మైనారిటీ లోని మహిళలకి ఉన్నత విద్య వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. సఖి 181, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, తదితర టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంట్లో తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా 14567 నెంబర్ కి ఫోన్ చేయాలని, వికలాంగులకి పింఛన్ సదరం సర్టిఫికెట్ కోసం ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేయాలన్న, టోల్ ఫ్రీ నెంబర్లకి ఫోను చేయాలని సూచించారు. అనంతరం సుకన్య సమృద్ధి యోజన బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి,వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మమత, రాణి మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, లీగల్ కౌన్సిలర్ లావణ్య , చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ రజిత మైనారిటీ మహిళలు పాల్గొన్నారు.

# మేడిపల్లి లో యూ డైస్ ప్లస్ పై సమావేశం

**సూర్య, మేడిపల్లి**

మేడిపల్లి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మేడిపల్లి,భీమారం రెండు మండలాల ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత, కేజి బీవీ,మోడల్ స్కూల్,సోషల్ వెల్ఫేర్ స్కూల్ లు,అన్ని ప్రైవేట్ పాఠశాలల తో శుక్రవారం రోజు మండల విద్యాధికారి గంగుల నరేశం అధ్యక్షతన 2023-24విద్యా సంవత్సరానికి సంభందించిన పాఠశాలల వివరాలు, మూల్యాంకనానికి యూ డైస్ ప్లస్ పై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి మేడిపల్లి,భీమారం రెండు మండలాల అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరైనారు.ఈ సమావేశంలో మండల విద్యాధికారి గంగుల నరేశంతో పాటు మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రమేష్, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజు,సీ ఆర్ పి లు చంద్రశేఖర్,నారాయణ,రాధ లు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల చెక్కుల పంపిణీ

**సూర్య, ఇబ్రహీంపట్నం**

మండలంలోని వేముల కుర్తి , యమపూర్ కేశపూర్, గ్రామాల కు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు గౌరవ ఎంపీపీ జాజాల భీమేశ్వరి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు జాజాల జగన్ రావు, సున్నం సత్యం, బోరిగం మహేష్ ,పెంట లింబాద్రి తదితరులు పాల్గొన్నారు

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**సూర్య, మల్లాపూర్**



మండలంలోని వేంపల్లి, వెంకట్రావు పేట్, గొర్రెపెల్లి గ్రామాల్లో నిర్వహించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిపిఎం మల్లేష్, భారతీ లు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేసారు. సరైన తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని అన్నారు. అధిక తూకం వేసి రైతులను మోసం చేయకూడదని, కొనుగోలుకు సంబంధిత రికార్డులను పరిశీలించి సక్రమంగా నిర్వహించాలని తగు సూచనలు చేశారు. వీరి వెంట మండల ఐకెపి ఇంచార్జ్ లక్ష్మీ రాజం, సీసీ రమేష్ లు వున్నారు.

# వాగ్దేవి డిగ్రీ కళాశాల లో విద్యార్థుల పరిచయ కార్యక్రమం

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థుల పరిచయ కార్యక్రమన్ని ఉల్లాసంగా, ఉత్సాహంగా శుక్రవారము వాసవి గార్డెన్స్ లో జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జూనియర్ విద్యార్థులు, సీనియర్ విద్యార్థులు తమ సందేశాలను తెలియజేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పండెంట్ వేణు గోపాల్, ప్రిన్సిపాల్ కోలు రవి, డైరెక్టర్ లు కమలాకర్ రావు, ఇల్లెందుల శ్రీనివాస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సింగరేణిలో పోరాడే సంఘం, ప్రశ్నించే గొంతుక ఏఐటియుసి

## -సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు 'వాసిరెడ్డి'

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం పోరాడే సంఘం, యాజమాన్యాన్ని ప్రశ్నించే గొంతుక ఏఐటియుసి ఒక్కటేనని.. త్వరలో జరగబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపెల్లి స్వామి, బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోషం లు కార్మికులను కోరారు. ఈ మేరకు శుక్రవారం సింగరేణి సంస్థకు చెందిన ఆర్జీ-1 ఏరియా లోని జిడికె-2వ బొగ్గు గని, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్-5 లో జరిగిన గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో అధికార పార్టీ అండతో మనుగడ సాగించే సంఘాలు ఉద్యమాలు చేయలేవని, కార్మికుల పక్షాన పోరాడలేరని, కేవలం వారు పైరవీ లకే పరిమితం అవుతారనే వాస్తవ విషయాన్ని కార్మికులు గమనించాలని కోరారు. సింగరేణి లో నీతిగా, నిజాయితీగా పనిచేసే నిఖార్సైన యూనియన్ చుక్క గుర్తుపైన కార్మికులందరూ అధిక సంఖ్యలో ఓట్లు వేసి భారీ మెజారిటీతో గుర్తింపు సంఘం గా గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. సింగరేణి లో సొంత ఇంటి పథకం, మారుపేర్ల మార్పు, క్యాడర్ స్కీమ్ అలవెన్స్ ల పెరుగుదల కోసం, మెడికల్ కాలేజీలో 50 శాతం సీట్ల రిజర్వేషన్ కోసం చిత్తశుద్ధితో పోరాడి సాధిస్తామని తెలిపారు. ఇంకా ఈ గేట్ మీటింగ్ లలో పి.రామస్వామి, పి.వెంకటయ్య, పి.శంకర్, నాగేందర్, వెంకటస్వామి, శ్రీధర్, జి.ప్రభుదాస్, భోగ సతీష్ బాబు, రాయుడు శ్రీనివాస్, గోవిందరాజులు, అరకాల సుధాకర్, సోహెల్, డి.సునీంద్ర, పెర్క రమేష్ తో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిడికె-2వ బొగ్గు గనిలో పనిచేస్తున్న దాదాపు 50 మంది కార్మికులు వివిధ సంఘాల నుండి ఏఐటియుసి లో చేరగా వారికి సీతారామయ్య, మడ్డి ఎల్లా గౌడ్ ఏఐటీయూసీ కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.



# వస్త్ర పరిశ్రమను అభివృద్ధి చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి నూతనంగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ విజ్ఞప్తి చేశారు.సిరిసిల్ల బి.వై. నగర్ లోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్,జిల్లా అధ్యక్షులు కోడం రమణలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు పక్షాన శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.ప్రభుత్వ హాయంలో సిరిసిల్లలో పవర్లూమ్ వస్త్ర పరిశ్రమ అభివృద్ధి జరగాలని వస్త్ర పరిశ్రమ మీద ఆధారపడిన కార్మికులందరికీ వర్కర్ టు ఓనర్ పథకం అమలుచేసి నిరంతరం చేతినిండా పని కల్పించాలని కోరారు.గత ప్రభుత్వంలో సిరిసిల్లలో ఉత్పత్తి జరుగుతున్నటు వంటి ప్రభుత్వానికి అవసరమయ్యే వస్త్రాలను యధావిధిగా ఉత్పత్తి చేయించాలని, కార్మికులకు నెలకు 26000 వచ్చే విధంగా కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు.కార్మికులకు రావలసినటువంటి 2022-2023 నూలు రాయితీ అందించాలని,వస్త్ర ఉత్పత్తిదారులకు



ప్రభుత్వం నుండి రావలసిన బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండు రమేష్ , నక్క దేవదాస్,సబ్బని చంద్రకాంత్,బెజుగం సురేష్, మోర తిరుపతి తదితరులు పాల్గొన్నారు.






## ఆది శ్రీనివాస్ ని సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**సూర్య చందుర్తి**

వేములవాడ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే ఆది శ్రీనివాసుని శుక్రవారం చందుర్తి మండల ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి శాలువాతో సన్మానించారు. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఫలితాలలో గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపి నోటిని తీపి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ల్యాండే ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు గడ్డం తిరుపతిరెడ్డి, రాచర్ల రాజు, పాత్రికేయులు పోంచేటి మహేష్, ఏనుగుల కృష్ణ, నక్క యాకూబ్, పత్తిపాక నాగరాజు,లింగాల లింగయ్య మేకల కొమురయ్య, రాజూరి విష్ణు, మేడిశెట్టి మధు, గోలి నరేష్, బొట్లవార్ శ్రీనివాస్,గణేష్, ఉదయ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు టెక్నికల్ ఆఫీసర్ గా ఎంపికైన పిఈటీ మొయినోద్దీన్

**సూర్య కోనరావుపేట**



రాష్ట్రస్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు టెక్నికల్ ఆఫీసర్ గా కోనరావుపేట మండలం ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు ఎస్ కె మొహియుద్దీన్ ఎంపికయ్యారు.ఈనెల 8 నుండి10 వరకు నిజామాబాద్ జిల్లా నందిపేట లో జరుగుచున్న రాష్ట్ర స్థాయి పోటీలకు టెక్నికల్ ఆఫీసర్ గా ఆయన వ్యవహరించనున్నారు.టెక్నికల్ ఆఫీసర్ గా ఎంపికైన పిఈటీ మొయినోద్దీన్ ను ఎంపిపి చంద్రయ్య గౌడ్,సర్పంచ్ గున్నాల అరుణ లక్ష్మణ్.ఎస్ఎంసి చైర్మన్ వంగపెల్లి మాధవి, ప్రధానోపాధ్యాయులు మురళి నాయక్,ఉపాధ్యాయుల బృందం, అభినందించినారు.

## నేటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

తెలంగాణ ప్రభుత్వం నేటి నుంచి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని నేటి నుంచి ప్రారంభించనున్నారు.వయసుతో సంబంధం లేకుండా మహిళలందరు ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు.మహిళలతో పాటు, ట్రాన్స్‌జెండర్స్‌కు కూడా ఉచిత ప్రయాణాన్ని అనుమతిస్తారు.మొదటి వారం రోజులు ఎలాంటి ఐడెంటిటీ కార్డులు లేకుండా ప్రయాణం కొనసాగించవచ్చునని సిరిసిల్ల ఆర్టిసి డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పుస్తేమట్టెలు అందజేత

**సూర్య.ఇల్లంతకుంట**



మండలం లోనితిప్పాపూర్ (దమ్మనిపల్లే) గ్రామానికిచెందిన పాడిరైతు దమ్మని నర్సింహులు-మంజుల కూతురు దీపా వివాహనికి కరీంనగర్ డెయిరీ వారు పుస్తేమట్టెలను శుక్రవారం అందజేశారు. ఇల్లంతకుంట రూట్ సూపర్వైజర్ గుర్రం సతీష్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగా కళ్యాణమస్తు పథకంలో భాగంగా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టెలు అందజేసేకార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నర్సింహులు, కార్యదర్శి బెజ్జంకి బాబు,పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్యకోనరావుపేట**



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారంలో జరిగింది. గామస్తులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోనరావుపేట గ్రామానికి చెందిన దండు సంజయ్ (22) తన స్నేహితుడు గాజుల వినయ్ తో కలిసి గురువారం మర్తనపేటలో ఓ ఫంక్షన్ కు వెళ్లి తిరిగి తన ద్విచక్ర వాహనంపై రాత్రి సమయంలో ఇంటికి వెళుతుండగా ధర్మారం గ్రామంలోని కల్వర్టు వద్ద రోడ్డు పక్కనే ఉన్న కరెంట్ స్థంభానికి ఢీ కొని సంజయ్ అక్కడిక్కడే మృతి చెందాడు.స్థానికులు బంధువులకు సమాచారం అందించగా హాస్పటల్ కు తరలించారు.పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుని బంధువు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వినయ్ కి తీవ్ర గాయాలు కాగా కరీంనగర్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు. మృతుని తండ్రి పదేళ్ల క్రితం ఉరేసుకొని మృతి చెందగా తల్లి లత, సోదరుడు చరణ్ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ పోకల రేఖ, ఎంపీటీసీ నర్సింహచారి కోరారు.

## బెహరిన్ లో బావుసాయిపేట వాసి మృతి.

### - నెల క్రితమే గల్ఫ్ బాట

**సూర్య కోనరావుపేట**



ఉన్న ఊరిలో ఉపాధి కరువై కుటుంబ పోషణకు గల్ఫ్ బాట పట్టిన ఓ యువకుడు వెళ్లిన నెల రోజులకే మృతి చెందాడు.కుటుంబీకుల వివరాల ప్రకారం... రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన బొడ్డు రాజనర్సయ్య, లచ్చవ్వ దంపతుల కుమారుడు బొడ్డు బాబు (28) గత నెల 11న బెహరాన్ దేశం వెళ్లాడు. బాబు రోజు మాదిరిగానే గురువారం కంపెనీలో పైప్ లైన్ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు గోడ కూలి మృతి చెందినట్లు తోటి కార్మికులు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గంపెడాశతో వెళ్లిన కొడుకు మృతి చెందాడని తల్లితండ్రుల రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.మృతునికి భార్య శిరీష, కుమారుడు నిహాన్ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, మృతదేహాన్ని స్వగ్రామం తెప్పించేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు లు కృషీ చేయాలని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు కోరుతున్నారు.

## సహృదయతను చాటుకున్న ఎంపీటీసీ సభ్యురాలు

**సూర్య హుజురాబాద్ రూరల్**



గ్రామ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించిన హుజురాబాద్ మండలం సింగపూర్ గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు సరిత జైపాల్ రెడ్డి లు సొంత ఖర్చుతో అంబులెన్స్, మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్తే సింగపూర్, మాలపల్లి ల మధ్య జాతీయ రహదారి ఉండడంతో వారు రాకపోకలు చేయడానికి జాతీయ రహదారిని దాటాల్సి ఉండడంతో ప్రమాధాలు జరుగుతున్న నేపథ్యంలో సరైన సమయానికి వైద్యం అందక చాలా మంది చనిపోతున్నారని, భావించిన ఎంపీటీసీ

## చెట్టును ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య ముస్తాబాద్**



ఎల్లారెడ్డిపేట మండలం అగ్రహారం గ్రామానికి చెందిన కురకుల పర్శారాము 27 అను నతడు గూడెం గ్రామములోని రైస్ మిల్ వద్ద తౌడు తీసుకురావటానికి బైక్ పై అతి వేగముతో వెళ్ళి అవునూర్ గ్రామ శివారులోని చెట్టును డికోనడంతో తలకు తీవ్ర గాయాలు అయి మృతి చెందినట్లు మృతుని తండ్రి దేవరాజు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సభ్యురాలు సరిత జైపాల్ రెడ్డి సొంత ఖర్చుతో వారికి అంబులెన్స్ వాటర్ ప్లాంట్ ఆధ్వర్యంలో కలిగించారు, మాలపల్లి లో మంచినీటి సౌకర్యం కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ప్రజల నీటి కష్టాలు తప్పాయి సొంత ఖర్చుతో ప్రజల కు అంబులెన్స్ ఉచిత మంచినీటి సౌకర్యం కల్పించిన ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి ల సహృదయతను ప్రజల అభినందిస్తున్నారు ఇలాంటి ప్రజా ప్రతినిధులను మిగతావారు ఆదర్శంగా తీసుకుంటే గ్రామాల్లోని సగం సమస్యలు విరుతాయని ప్రజలు భావిస్తున్నారు

## దివ్యాంగుల అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య సిరిసిల్ల టౌన్**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంతో ఏదైనా రంగంలో ప్రతిష్టాత్మకమైన అవార్డులు పొందిన దివ్యాంగులు విద్యార్థులు ఉద్యోగులు దివ్యాంగుల కోసం పాటుపడిన స్వచ్ఛంద సంస్థలు అవార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సిరిసిల్ల జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం తెలిపారు. ఈనెల 10వ తేదీలోగా పూర్తి వివరాలతో ధ్రువ పత్రాలను జతపరిచి ప్రభుత్వ వెబ్సైట్లో అప్లై చేసుకుని దరఖాస్తు ఫారంను జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో సమర్పించాలనీ కోరారు.

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సునీల్

**సూర్య,కోరుట్ల టౌన్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 69వ జాతీయ మహాసభలు ఢిల్లీలో నిర్వహించారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గాన్ని శుక్రవారం ప్రకటించారు. ఈమేరకు కోరుట్ల పట్టణానికి చెందిన మాడవేణి సునీల్ ను తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమాకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ విద్యార్థులందరినీ దేశభక్తి వైపు జాతీయత భావం వైపు నడిపిస్తానని అదేవిధంగా విద్యారంగ సమస్యలకై కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర శాఖకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.



## పట్టణంలో క్లీన్ టాయిలెట్ క్యాంపియన్

**సూర్య, కోరుట్ల టౌన్**

స్వచ్ఛ భారత్ లో భాగంగా గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 5 నుండి 25 వరకు క్లీన్ టాయిలెట్ క్యాంపియన్ నిర్వహించనున్నట్లు ఆ సంఘ సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా సంఘ సభ్యులు 30 మంది యువ వాలంటీర్లు టాయిలెట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ క్యాంపియన్ భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని వారు కోరారు.

## నేడు మహా లక్ష్మి పథకం ప్రారంభం

**సూర్య, కోరుట్ల టౌన్**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకంను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం లాంఛనంగా మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత ప్రారంభించనున్నట్లు కోరుట్ల డిపో మేనేజర్ విజయ మాధురి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఎక్స్ప్రెస్, పల్లె వెలుగు బస్సులలో ఆధార్ కార్డు, ఓటర్ కార్డు లేదా ప్రభుత్వ ఆధారిత గుర్తింపు కార్డును ఏదైనా చూపించి ప్రయాణించవచ్చని, ఈ అవకాశాన్ని కోరుట్ల పట్టణ, పరిసర ప్రాంత మహిళలు వినియోగించుకోవాలని కోరుట్ల డిపో మేనేజర్ కోరారు.

# మహిళల రక్షణ కొరకే షీ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీం లు

## - మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి..

### - సైబర్ క్రైమ్ డిఎస్పీ రంగారెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**
అసాంఘిక శక్తుల, ఆకతాయిల నుండి విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైన ప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబర్ క్రైమ్ డిఎస్పీ రంగా రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం పొలస అగ్రిక్ల్చర్ కళాశాలలో 'యాంటీ హ్యూమన్ ట్రాఫికి ంగ్ ,వుమన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్,షీ టీం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, వారి రక్షణ కోసమే షీ, హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలను ఏర్పాటుచేసి సమర్థవంతంగా మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫి కింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయ డం జరిగిందని అన్నారు. మహిళల పై పెరిగిపో తున్న నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినిలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందు బాటులో ఉంటున్నదని చెప్పారు. విద్యార్థినిలపై వేధింపులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టు చేశామని, కొంత మందిపై కేసులు నమోదు చేస్తూ, మరికొందరికి వారి కుటుంబీకుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించామని అన్నారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్‌ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతాయిలు మహిళలను, యువతులను వేధింపు లకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఇలాంటి ఆకతాయిల పై నిరంతరం షి టీమ్ బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయి అని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 100 గాని, లేదా షీ టీమ్ 87126 70783 గాని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచడతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రంగ రెడ్డి, CCS &AHTU ఇన్చార్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్లు, రూరల్ సీఐ అరిఫ్ అలీ ఖాన్, షీ టీం ASI మీర్జా వాలి భేగ్, WPC పూజిత,సౌజన్య యువతీ యువకులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులను చూసి బి ఆర్ ఎస్ ను ఆదరించారు

### - జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఆదరించి బి ఆర్ ఎస్ ను గెలిపించారని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యేగా రెండవసారి గెలిచిన సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్లో శుక్రవారం పట్టణ, మండలాల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అధికారులు కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి, సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి అని డిమాండ్ చేస్తున్నా అన్నారు. నేడు రాష్ట్ర లో వరి ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని వెంటనే అన్ని పంటలకు ప్రతి క్వింటాలుకు 500 రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని అన్నారు. మహిళల కు కళ్యాణ లక్ష్మి 1 లక్ష రూపాయలతో పాటుగా ఒక తులం బంగారం ఇస్తామని ప్రజలను మభ్య పెట్టారని వాటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 18 కోట్లతో మంచినీళ్ల బావి నుండి చల్గల్ వరకు బ్లాక్ స్పాట్ రోడ్డు పనులు జరుగుతున్నాయి, జగిత్యాల పట్టణంలో పార్కులు, వైకుంఠధామాలు, మార్కెట్లు, బతుకమ్మ ఘాట్లు,ఓపెన్ జిమ్,మైదానం లు, ఇలా అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు 1000 కోట్ల తో చేపట్టడం జరిగిందన్నారు. విద్య వైద్యం వ్యవసాయం అన్ని రంగాల్లో జగిత్యాల అభివృద్ధి చెందింది అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకపోయినా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తానని చెప్పిన ప్రతి హామీని ప్రజలకు చేరే విధంగా ప్రశ్నిస్తానని వాటి సాధనకు కృషి చేస్తానని అన్నారు.

# కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**
జీవితం జీవించడానికని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని అడిషనల్ కలెక్టర్ జివి శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకూ ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్నిదారులు మూసుకుపోయినప్పుడు, ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయట పడతారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 18 మందిని కాపాడిన సంస్థ ప్రతినిధులను అదనపు కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, సింగిల్ విండో మాజీ చైర్మన్ బూర ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.




# కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల కు సర్జరీ

**సూర్య, మెట్ పల్లి**



కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గురువారం అస్వస్థకు గురయ్యారు. గుండె పోటు తో అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ కు తరలించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు స్టంట్ వేసి చికిత్స అందిస్తున్నారని విద్యాసాగర్ రావు ఆరోగ్యం బాగుందని ఆయన తనయుడు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. ప్రస్తుతం ఆయన బాగానే ఉన్నారని రెండు రోజుల్లో హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అవుతాడని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.మాజీ ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని పార్టీ, కార్యకర్తలు నాయకులు,పలువురు ప్రజాప్రతినిధులు అభిమానులు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు.

# విద్యార్థుల హాజరు, ప్రగతిపై ప్రత్యేక దృష్టి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఎంపిక చేసిన ఐదు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమావేశం ఏర్పాటు చేసి ఐదు ముఖ్యమైన అంశాలపై సమీక్షించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, పేరెంట్స్ టీచర్ సమావేశం ఏర్పాటు చేసి చర్చించి సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలకు సంబంధించిన లెస్సన్ ప్లాన్, టి.ఎల్.ఎం. తయారు చేసుకుని లెర్నింగ్ అవుట్ కమ్స్ రాబట్టాలని, ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులచే చేయిస్తున్న కృత్యాలను వాట్సాప్ గ్రూపుల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించాలని, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసే సమావేశంలో విద్యార్థుల ద్వారా ప్రదర్శనలు ఇచ్చే విధంగా చూడాలని, దీని ఫలితంగా పాఠశాలలో జరిగే బోధన, అభ్యాసాలపై నమ్మకం కలుగుతుందని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ ద్వారా వచ్చే కూరగాయలను మధ్యాహ్న భోజనంలో ఉపయోగించాలని,



అలాగే అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. నెల చివరన తొలి మెట్టు, ఉన్నతి లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. పి.ఎం.షేక్, ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

పెద్దపల్లి
◆ రామగుండం ◆ ధర్మారం ◆ 8ఇన్‌క్లైన్ కాలనీ
◆ జ్యోతినగర్ ◆ పాలకుర్తి ◆ అంతర్గాం ◆ కమాన్‌పూర్

సిరిసిల్ల
◆ వేములవాడ టౌన్ ◆ వేములవాడ ◆ ఇల్లంతకుంట
◆ వేములవాడ రూరల్ ◆ గంభీరావుపేట్

కరీంనగర్
◆ గంగాధర ◆ రామడుగు ◆ సైదాపూర్ ◆ చిగురుమామిడి

జగిత్యాల
◆ జగిత్యాల టౌన్ ◆ జగిత్యాలరూరల్ ◆ గొల్లపల్లి
◆ పెగడపల్లి ◆ జగిత్యాల అర్బన్
◆ సారంగపూర్ ◆ మెట్‌పల్లి రూరల్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి,
2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య
ఆసక్తి గలవారు సంప్రదించగలరు
కరీంనగర్ యూనిట్
సెల్: 94929 83400